ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మర్కుక్, మార్చి 7 (ప్రభాతవార్త): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో పైచేయి సాధిస్తూ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అని చాటిచెబుతూ సమాజంలో అందరికి ఆదర్శనీయంగా వారి యొక్క పాత్రను నిర్వహిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు శ్రీనివాసరావులు తెలిపారు. మహిళలు ఉపాధ్యాయులుగా, గృహిణిగా ఉభయ పాత్రను పోషిస్తూ అన్ని రంగాల్లో గొప్పగా రాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు వందన, భూజాత, ఫౌసియా, మాధవి, కవిత, శ్రీలత, సరితాదేవి, హేమలత, శైలజ, స్వాతి, ఉపాధ్యాయులు నరహరిప్రసాద్, పద్మారెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రమణారావు, గణేష్, సిద్దయ్య, కృష్ణ, బుచ్చయ్య, స్వామి, జగన్నాథం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్దనూర్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించండి : జయరాజు

కంది, మార్చి 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్దనూరులో నెలకొన్న మంచినీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు డిమాండ్ చేశారు. మండల సిపిఎం కమిటి ఆధ్వర్యంలో ఎర్దనూర్ గ్రామంలో ప్రజా సమస్యలను గ్రామంలో పర్యటించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ గ్రామంలో అనే సమస్యలు తాండవిస్తున్నాయ, సమస్యలతో గ్రామస్థులు సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో మిషన్ భగీరథ నీరు గత సంవత్సర కాలంగా గ్రామానికి సరఫరా కావడం లేదని, అయినా అధికారులకు పట్టడం లేవని విచారం వ్యక్తం చేశారు. క్రషర్ వాహనాలు అధికంగా తిరిగాడుతుండటంతో పైప్‌లైన్ పగిలిపోయి మంచినీరు సరఫరా కావడేంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ అందక వృద్దులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలో నర్సరీని పెంచుతుండటంతో విషజంతువులు గదుల్లోకి చేరుకుంటున్నాయని, ఫలితంగా విద్యార్థులు భయం గుప్పిట్లో విద్యను అందుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సిములు, మండల కన్వీనర్ ఎన్ శ్రీనివాస్, గ్రామ నాయకులు శేఖర్, నరసింహులు, రత్నయ్య, నాగేష్, రాములమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

వడదెబ్బపై ప్రజలు అవగాహన కల్పించాలి

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో ఎండలు రోజు రోజూకు ముదురుతుండడంతో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. కలెక్టర్‌ట్‌లో శుక్రవారం ఎండ తీవ్రతతో వచ్చే ఆరోగ్య సమస్యలపైన జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండ వడగాల్పులు వీస్తున్న సమయంలో ప్రయాణం చేసిన ఎండలో పని చేసిన వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. వడదెబ్బ సోకిన వారికి తీవ్రమైన తలనొప్పి, నాలిక ఎండిపోవడం, నాడీ వేగంగా కొట్టుకోవడం, వాంతులు, విరోచనాలు అవుతాయన్నారు. వడదెబ్బ గురైన వారికి మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు లేదా ఓఆర్ఎస్ ద్రావం ఉప్పు పంచ దారతో కలిపిన నీటిని తాగించాలన్నారు. వెంటనే ప్రథమ చికిత్స చేయించాలన్నారు. ఎండ తీవ్రత ఉన్న సమయంలో బయట తిరగడం మంచి కాదన్నారు. ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తికి అలస్యం చేయ కుండా చికిత్స అందించాలన్నారు. అన్ని ప్రభుత్వఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వడదెబ్బకు గురైనవారు వెంటనే 630369 6647ను సంప్రదించాలన్నారు. సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ పల్వాన్ కుమార్,ఆర్‌అండ్‌బి డీఈ వెంకటేశం, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు విద్య, వైద్యం అందించడమే ప్రధాని లక్ష్యం

-మెదక్ ఎంపి రఘునందన్‌రావు

ఎంపి రఘునందన్‌రావుకు పూల మొక్కను అందజేస్తున్న కేతోజు రమణ

గజ్వేల్, మార్చి 7(ప్రభాతవార్త): ప్రధానమంత్రి నరేంద్రమోడి పేదలకు వైద్యం, విద్య అందాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు పేర్కొన్నారు. జన ఔషది దివాస్‌లో భాగంగా శుక్రవారం గజ్వేల్ పట్టణంలో కేతోజు రమణకు చెందిన భారతీయ జన ఔషది కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమర మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందాలనే లక్ష్యంతో రాష్ట్రానికి 8 నవోదయ పాఠశాలల ఏర్పాటుకుగానూ ఒక్కో పాఠశాలకు రూ. 500 కోట్ల నిధులను సమకూరుస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మెడికల్ మాఫియా పేదలను దోచుకుంటుంది అనే ఆలోచనతో మందుల ధరలు ఆకాశానికి అంటున్నాయనే ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా జనరిక్ మెడికల్ షాపులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి జనరిక్ మెడికల్ షాపుల్లో దొరికే మందులకు 90 శాతం సబ్సిడీతో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న ప్రధానమంత్రి జనరిక్ మెడికల్ షాపులో మీకు కావాల్సిన మందులు అన్నీ అందుబాటులో ఉంటాయని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, ఎల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, జశ్వంత్‌రెడ్డి, మనోహర్ యాదవ్, అశోక్‌గౌడ్, వెంకటరమణ, రాంరెడ్డి, రాములు, ఎల్కంటి సురేష్, సంపత్‌రెడ్డి, ఉప్పల మధుసూదన్, చెప్యాల వెంకట్‌రెడ్డి, నాయిని సందీప్‌కుమార్, మడ్గారి నర్సింహా, మైస విజయ్, కేతోజు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

4 రోజులుగా పనిచేయని బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్

మనూర్, మార్చి 7, ప్రభాతవార్త: చౌక ధరలకే సేవలందిస్తామని ప్రకటలు చేసే ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు సేవలందించడంలో విఫలమవుతూ వస్తోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 4 రోజులుగా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పనిచేయకపోతుండటంతో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. ఇతర నెట్వర్క్‌ల నుంచి బిఎస్ఎన్ఎల్ చేసిన ప్రకటనలకు ఆకర్షితులై బిఎస్ఎన్ఎల్‌కు మారిపోయామని, అయితే బిఎస్ఎన్ఎల్ సేవలందించడంలో మాత్రం పూర్తిగా విఫలమవుతోందని వినియోగదారులు ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికై సంబంధిత అధికారులు స్పందించి ఇతర నెట్వర్క్‌లు ఆశ్చర్యపోయేలా సవేలదించేందుకు చర్యలు తీసుకోవాలని,నెట్వర్క సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని వినియోగదారులు సూచిస్తున్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

హవేళిఘనపూర్, మార్చి 7,ప్రభాతవార్త: వేసవిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్తు శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి తెలిపారు. శుక్రవాకం మండల పరిధి కుచన్‌పల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో కోటిరూపాయలతో కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఛార్జింగ్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా వేసవి ప్రణాళికలో భాగంగా వేసవి కాలంలో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా హవేళీ ఘనపూర్ మండలంలోని కుచన్‌పల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో కోటి రూపాయలతో నూతనంగా మంజూరైన 5 ఎంవీఏ విద్యుత్తు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పీటీఆర్)ను చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) శంకర్, డీఈ చాంద్పాషా, ఏడీఈ మోహన్బాబు, వినోద్‌కుమార్ ఏఈల ఆధ్వర్యంలో ఛార్జిచేసి ప్రారంభించారు. అలాగే నాగాపూర్ సబ్‌స్టేషన్‌లో నూతన 11 కేవి, సుల్తాన్‌పూర్ ఫీడర్‌ను రూ.20లక్షలతో అధికారులు ప్రారంభించారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో నిమిషం పాటు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతలను, విధులను నిర్వహిస్తున్నారని, వేసవికాలం పూర్తయ్యే వరకు ఇదేతరహాలో వారి సేవలుంటాయని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రణాళిక ప్రకారం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.


మాట్లాడుతున్న విద్యుత్ శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి

మహిళల సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలి

సంగారెడ్డి జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 7 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిజిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల సమానత్వం ఇంటినుంచే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగాచూడాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమానఅవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగునిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం అవసరం అన్నారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగుకోసం, ఉద్యోగావకాశాలు, విద్య, ఆరోగ్యంవంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానిస్తున్న మహిళా ఉద్యోగస్తులు

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

టేక్మాల్,మార్చి 7 ప్రభాతవార్త:

స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే ఈ సృష్టిలో ఏ జీవం ఉండదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. కంటి పాపల్లా పిల్లలను కాపాడుకునే మాతృమూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..ప్రాముఖ్యత ఇదే ప్రతి ఏడాది మార్చి 8వ తేదీన ఇంటర్నేషనల్ ఉమెన్స్ డేను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రాముఖ్యత ఇదే ఆవనిలో సగం ఆకాశంలో సగమైన మహిళలకు నేడు ఓ ప్రత్యేక రోజు. తల్లిగా, చెల్లిగా, భార్యగా, అక్కగా, స్నేహితురాలిగా, సహోద్యోగిగా మన చుట్టూ ఉండే మహిళలు చేస్తున్న కృషికి ప్రశంసలు అందించే రోజే మార్చి 8వ తేదీన ఇంటర్నేషనల్ ఉమెన్స్ డేను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఉమెన్స్ డే వెనుక ఉన్న చరిత్ర ఏంటో కొంచెం వివరంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. మహిళా దినోత్సవం పుట్టుక ఈ ఉమెన్స్ డేకు సుమారు 115 సంవత్సరాల చరిత్ర ఉంది. 1908 కాలంలో మహిళలు ఎక్కువ పని గంటలకు.. తక్కువ వేతనాలు పొందేవారు. అలాగే ఓటు హక్కు కూడా ఉండేది కాదు. దీంతో మహిళలు తమకూ సమాన హక్కుతో పాటు తక్కువ పని గంటలు, మెరుగైన జీతం, ఓటు వేసే హక్కు కోసం పోరాడారు. దీంతో 1909 సంవత్సరం అమెరికాలో జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం మొదలైంది. ఐక్యరాజ్యసమితి గుర్తింపు ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవాలని అంతర్జాతీయ శ్రామిక మహిళలల సదస్సులో క్లారా అనే ఓ మహిళ సూచించడంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రాధాన్యత వచ్చింది. దీంతో 1975 ఐక్యరాజ్యసమితి కూడా అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గుర్తించి, ప్రతి ఏటా ఘనంగా నిర్వహిం చడం మొదలు పెట్టింది. ఉమెన్స్ డే ప్రాముఖ్యత ప్రపంచంలో పురుషు లతో పాటే మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు. అలా సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న స్త్రీలను గౌరవించడమే ఈ రోజు ప్రత్యేకత. అంతేకాకుండా సమాజంలో మహిళల పట్ల అవగాహన కల్పించి, వారిని ప్రోత్సహించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఉమెన్స్ డేను ఎలా జరుపుకోవాలి ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వండి. తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, స్నేహితురాలిగా, సహోద్యోగిగా మీ చుట్టూ ఉన్న మహిళలకు మీ సహకారం అందించండి. వారు ఎంత ముఖ్యమో తెలియజేస్తూ బహుమతులు లేదా మెసేజ్ చేసి వారిని సంతోష పరుద్దాం.

ఫొటో మార్పింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చిన్నకోడూరు, మార్చి 7, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఫోటో మార్పింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మండ పాండుల ఆధ్వర్యంలో వేర్వేరుగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పూజల హరికృష్ణను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మండ పాండు, మంద వనజ, మేర యాదగిరి, జెజగామా రామస్వామి, బందారం రమేష్‌గౌడ్, మ్యాకల నవీన్, రాజారాం, బండి శివకుమార్, రమేష్, నిరుగొండ దేవయ్య, జిల్లా శ్రీనివాస్. కొమ్ము ఎల్లయ్య, నముండ్ల వినోద్, కొమ్ము ప్రశాంత్, పొన్నాల రాజేష్, గుండు వెంకట్, పాకాల భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని చేతిలో దెబ్బలు తిన్న ఏడుగురు బాలికలు

విద్యార్థినులను చితకబాదిన ఉపాధ్యాయిని

-దెబ్బలు చూసి రోధించిన తల్లి

కంగ్టి, మార్చి 7, ప్రభాతవార్త: ఉపాధ్యాయురాలు చేతితో దెబ్బలు తిన్న కుతూరును చూసి తల్లిదండ్రు నివ్వెరపోవాల్సిన పరిస్థితి కంగ్టిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు, విద్యార్థినుల కథనం ప్రకారం... పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయిని సురేఖ 7 మంది బాలికలపై దాడి చేసిందన్నారు. రాసి విద్యార్థినికి బలమైన గాయాలుకావడంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని కుమార్తె మోచేతిపై, శరీర భాగాల్లో డెబ్బలు కానరావడంతో తల్లి కంటతడి పెట్టుకుంది. విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపిస్తే బెదిరియ్యాలే కాని రక్తం వచ్చేట్లు, చికిత్సకై ఆసుపత్రులకు వెళ్లేలా దండించడం ఏమిటని మండిపడ్డారు. ఈ సందర్భంగా దెబ్బలు తిన్న విద్యార్థినులు మాట్లాడుతూ సర్దిచెప్పాల్సిన వాటికి తీవ్రంగా గాయాలు పడేలా కొడుతూ భయభ్రాంతులకు ఉపాధ్యాయిని సురేఖ గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్టకు నీరు పారించాలని విద్యకు సంబంధం లేని పనులు చేపిస్తూ పాఠశాల నుంచి వెళ్లిపోయేలా ఉపాధ్యాయిని దాడులు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తగిలిన దెబ్బలతో కింద కూర్చుని విద్యను అందుకునేందుకు నరకయాతన అనుభవిస్తున్నామని విద్యార్థినులు విచారం వ్యక్తం చేశారు. విద్యార్థినులపై ఉపాధ్యాయిని సురేఖ దాడి చేసిన విషయాన్ని విద్యాలయం ఎస్ఓ విజయలక్ష్మి దృష్టికి ప్రభాతవార్త తీసుకుపోగా అలాంటిదేమి లేదని, దెబ్బలు తిన్నట్లు విద్యార్థులు తన దృష్టికి సైతం తీసుకురాలేదని వివరణ ఇచ్చారు.

19వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నర్సాపూర్, మార్చి 7, ప్రభాతవార్త : ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపు యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో శుక్రవారం ఐదవవార్డు మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్ ఆధ్వర్యంలో నాయకులు సంఘసాని నర్సింగరావు, ఆనంద్, సంఘసాని రాజు, సుబ్రహ్మణ్యం, పెద్ద లక్ష్మణ్ యాదవ్ మల్లేష్ యాదవ్, చిన్న లక్ష్మణ్ యాదవ్, సంతోష్, సంగమేశ్, సిద్దు పాల్గొన్నారు. నర్సాపూర్ లో నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షలు 19వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ నర్సాపూర్ అడవి ప్రాంతంలో డంపు యార్డును ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో అనేక ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు ఈ డంప్ యార్డ్ ను ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మాజీ చైర్మన్ రాజుయాదవ్, మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, నాయకులు కంది ప్రభాకర్, మిర్యాల చంద్రశేఖర్ గుప్తా, నవీన్, రాకేష్, గుండం శంకర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా ఎస్పీగా పరితోష్ పంకజ్

నార్కోటిక్ ఎస్పీగా, చెన్నూరు రూపేష్ బదిలీ

సంగారెడ్డి బ్యూరో, మార్చి 7 ప్రభాతవార్త : సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పరితోష్ పంకజ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో సంగారెడ్డి జిల్లా ఎస్పీ కా పని చేసిన చెన్నూరి రూపేష్ ను నార్కోటిక్ విభాగం ఎస్పీగా బదిలీ చేయగా, కొత్తగూడెం ఓ ఎస్ డి గా పనిచేస్తున్న పరితోష్ పంకజ్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2023 అక్టోబర్ 13న చెన్నూరి రూపేష్ సంగారెడ్డి జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు.

గజ్వేల్ డబుల్ బెడ్‌రూం ఇళ్లు

లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడంలేదు ? : వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 7 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ ప్రభుత్వంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగాపూర్ గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్రూం లబ్ధిదారుల ఎంపిక అధికారుల సమక్షంలో డ్రా తీసి ఇంటి నెంబర్లు కేటాయించినప్పటికీ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయలేదని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం డబుల్ బెడ్‌రూం బాధితులతో కలిసి సిఎం క్యాంప్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు పెద్దఎత్తున నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పేదల కోసం 1200 డబుల్ బెడ్‌రూం ఇండ్లను కట్టడం జరిగిందని, లబ్ధిదారుల ఎంపికను లక్కీ డ్రా పద్ధతిలో ఎంపిక చేశామని, దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడం వల్ల వారికి పట్టాలను పంపిణీ చేయలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌ప్రభుత్వం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి ఇళ్లను కేటాయించాలన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ భూ నిర్వాసితులకు కెసిఆర్ ప్రభుత్వంలో 90 శాతంవరకు ప్యాకేజీలను, ప్లాట్లను కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన 10 శాతం ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తే వారిసమస్యలు తీరుతాయని, గతంలో రేవంత్‌రెడ్డి సైతం మల్లన్నసాగర్ లో నిరసన చేశారని గుర్తుచేశారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో శ్మశానవాటిక, ఖబ్రస్థాన్‌లకు స్థలాలను కేటాయించి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉగాది పండుగ తర్వాత మల్లన్నసాగర్ బాధితులతో, డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. దీక్షచేసినా ప్రభుత్వం దిగిరాకపోతే 100 డిసిఎంలతో హైదరాబాద్‌లోని సెక్రటేరియెట్‌ను ముట్టడిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ వైస్‌చైర్మన్ జకియొద్దీన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యువజన అధ్యక్షుడు స్వామిచారి, ఉప్పల మెట్టయ్య, గోపాల్‌రెడ్డి,గుంటుకు రాజు, మర్కంటి కనకయ్య, బొగ్గుల చందు, పంబాల శివకుమార్, గంగిశెట్టి రవీందర్, అల్వాల బాలేష్, హైదర్‌పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

విద్యుదాఘాతంతో అన్నదమ్ములు మృతి

జహీరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త: విద్యుద్ఘాతంతో అన్నదమ్ములు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవిందపూర్‌లో గురువారం రాత్రికి జరిగింది. చిరాగ్‌పల్లి ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... గోవిందపూర్ గ్రామానికి చెందిన ఎరుకల జగన్ (48), ఎరుకల మల్లేశం(42) అడవిపందుల బెదడ నుంచి సాగు చేసుకుంటున్న పంటలను కాపాడుకునేందుకు పంట చుట్టూ బైండింగ్ వైరు బిగించి విద్యుత్ సరఫరా చేసేందుకు పొలం మీదుగా ఉన్న విద్యుత్ హైటెన్షన్ లైన్‌కు ఎరుకుల జగన్ కొండిలు తగిలించేందుకు యత్నిస్తున్న క్రమంలో ప్రమాదావశాస్తు కరెంట్ షాక్‌కు గురై కొట్టుకుంటుండగా అక్కడే ఉన్న సోదరుడు మల్లేశం వచ్చి జగన్ చేతిలోని విద్యుత్ తీగను తీసే ప్రయత్నం చేయగా మల్లేశంకు సైతం కరెంట్ షాక్‌కు గురయ్యాడు. అన్నదమ్ములు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

దేవక్కపల్లిలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

బెజ్జంకి, మార్చి 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.10 లక్షలతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం మాజీ సర్పంచ్ కరివేద విజయ, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డిల చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో మండలం లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సమ్మక్క సారలమ్మ దేవాలయానికి రహదారిని నిర్మించడం జరుగుతుందన్నారు. నిధులు మంజూరు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాల్లు అజయ్‌వర్మ, బోయినపల్లి శ్రీనివాసరావు, కొలిపాక రాజు, ఆలయ చైర్మన్ జండిడి సంజీవరెడ్డి, సంగా రవి, సాన వేణు, బుర్ర కిషన్, దారం సతీష్‌రెడ్డి, జంగిడి కమలాకర్‌రెడ్డి, ఎల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు.గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మోసపోయాం-గోసపడుతున్నాం

-అన్నదాతల ఆందోళన

సిర్గాపూర్, మార్చి 7, ప్రభాతవార్త: మండలంలోని నల్లవాగు ప్రాజెక్టులో ఉన్న నీటిని పంటలకు సరఫరా చేయకపోతుండటంతో సాగు చేసుకుం టున్న పంటలు ఎడిపోతున్నాయని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. శుక్రవారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ రైతుల తో కలిసి ఎండి పంటలను పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా గుజ్జపు మచ్చేందర్ మాట్లాడుతూ మండల పరిధిలోని మార్డి, కృష్ణ పూర్, ఇంద్రనగర్, కల్హేర్ గ్రామాల్లో 1000 ఎకరాలకు పైగా వరి, జొన్న పంటలను రైతులు పండిస్తున్నారని, సాగు నీరు అందక వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని విడుదల చేసి రైతులు ఆర్థికంగా నష్టాలకు గురికాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి ఆమ్రే నాయక్, కృష్ణపూర్ తాజీ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, ఆకుల రాములు, కుమ్మరి భూమయ్య, చెన్నారెడ్డి, తుకారం, గుజ్జపు జ్ఞానేశ్వర్, రమేష్, శ్రీనివాస్, అనుమల తుకారాం, సైదులు, రైతులు పాల్గొన్నారు.

మైనంపల్లిని కలిసిన కాంగ్రెస్ నేతలు

మండల సమస్యలను విన్నవించిన నాయకులు

మైనంపల్లిని కలిసి కాంగ్రెస్ నాయకులు

చిన్నకోడూరు, మార్చి 7, ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావును హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో శుక్రవారం సిద్దిపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణతో కలిసి మండల సమస్యలను విన్నవించినట్లు మండల పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల బిసిసెల్ అధ్యక్షులు బంక చిరంజీవి, మండల సేవాదళ్ అధ్యక్షులు అరకాల శ్రీకాంత్‌యాదవ్, జంగిటి బాలరాజు, వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు అంకరి మధు, కర్ణకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలి

వంట గదిని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి నీలిమ

వెల్దుర్తి, మార్చి 7 ప్రభాతవార్త: వెల్దుర్తిలో కస్తూరిబా గాంధీ పాఠశాల, బీసీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి నీలిమ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వంటశాల, మరుగుదొడ్లు, స్నానపు గదులను, తరగతి గదులు, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా నీలిమ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అన్ని తరగతుల విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్‌వో కౌసర్ ఫాతిమా, వెల్దుర్తి పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి తదితరులు ఉన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

-తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేసిన సిఐటియు

నారాయణఖేడ్, మార్చి 7, ప్రభాతవార్త: గ్రామ పంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. శుక్రవారం పట్టణం లోని ఆర్‌డి కార్యాలయం ముందు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీ పరధిలోని కార్మికులు గత పది పదిగేను సంవత్సరాలుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తూ వస్తున్నారని గుర్తు చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వతనాలు అందక కుటుంబ పోషణ బారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారం లోకి వస్తే 18వేల జాతం చెల్లిస్తామని హామి చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా వేతనాలు పెంచలేదని ఆరోపించారు. ఎన్నికల సంద ర్భంగా చేసిన హామీలు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు మరణిస్తే మట్టి ఖర్చులకు 50వేలు ఇవ్వాలని, వయసు రీత్యాకార్మికులను తొలగిస్తే గ్రామ సభ ఏర్పాటు చేసి తీర్మానం చేసి ఆ కుటుంబ సభ్యుడికి ఉద్యోగం అందచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సతీష్, శివరాజ్, కార్మికులు బాలప్ప, నర్సింలు, ఎల్లయ్య, సంజీవులు, అంజయ్య,మాణిక్యం పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న సిఐటియు నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

ఎమ్మెల్యే సునీతారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, మార్చి 7, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ లేకుండాపోయిందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సాపూర్‌లోని ఆమె నివాసంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలపై దాడులు, అఘాయిత్యాలు అధికమవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రభుత్వం ఏడాదికిపైగా ప్రజాపాలన కొనసాగిస్తున్నా మహిళలకు రక్షణ కరువైందని మండిపడ్డారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళల కోసం సఖి కేంద్రాలు, షీటీమ్‌లు ఏర్పాటుచేసి మహిళలకు ఎటు వంటి అఘాయిత్యాలు జరిగినా అరికట్టగలిగామ న్నారు. మహిళల రిజర్వేషన్లు 33 శాతం సక్రమం గా అమలు చేయడం లేదన్నారు, మహిళల హక్కు లను చట్టాలను గౌరవించకపోవడంతో మహిళలు అన్నింటి మోసానికి గురవుతున్నారని ఆరోపించారు. అంతేగాక కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు తులం బంగారం కానుకగా ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇవ్వడం లేదని ఆరోపిం చారు. గత నాలుగు నెలల నుండి ఇప్పటి వరకు ఏ ఒక్క ఆడపిల్ల పెళ్లికి కళ్యాణ లక్ష్మి పథకం ఇవ్వలేద న్నారు. ఈ మేరకు నర్సాపూర్ నియోజకవర్గంలో మండలాల్లో ఇప్పటివరకు సుమారు 400 కళ్యాణ లక్ష్మిపథకం పెండింగ్‌లో ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వానికి కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఒక్క ఆడ కూతురు కూడా ఇచ్చిన పాపాన పోలేదు అన్నారు. అంతేగాక గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రసవించిన మహిళలకు కెసిఆర్ కిట్టు ఇచ్చామని ఇందులో ఆడపిల్ల పుడితే 13000 మగపిల్లాడైతే 12వేల నగదును తల్లులకు అందించే వారమన్నారు. ఈ ప్రభుత్వంలో కెసిఆర్ కిట్టూ సంగతి మర్చి పోయారని దీంతో మహిళలకు ఎంతో నష్టం కలుగు తుందన్నారు.మహిళలకు గర్భవతులుగా ఉన్నప్పుడు అంగన్వాడీల ద్వారా పుష్టికరమైన పోషకాహారాలు అందించడం జరిగిందని పేర్కొంటూ ఈ ప్రభుత్వ హయాంలో అతి గతి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం మహిళా సంఘాలకు ఇచ్చే పావుల వడ్డీ సైతం ఇవ్వడం లేదన్నారు. నర్సాపూర్ మున్సిపల్ అభి వృద్ధికి కోట్ల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరై న అట్టి నిధులు విడుదల చేయకుండా నిలిపి వేశారన్నారు. దీంతో నర్సాపూర్ పట్టణంలో అభివృద్ధి నిర్మాణాల పనులు అసంపూర్తిగా మిగిలి పోగా అభివృద్ధి పనులన్నీ ఎక్కడి వక్కడ నిలిచిపో యాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా చట్టాలను గౌరవించి వారిహక్కులను కాపా డాలని 33 శాతం మహిళా రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయాలని పేర్కొంటూ నర్సాపూర్ మున్సి పల్ అభివృద్ధికి మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి తో పాటు మాజీ జెడ్పిటిసి భాబ్యనాయక్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యంగౌడ్,నాయకులు రింగుల ప్రసాద్ కిషోర్ గౌడ్, పాషా, సత్యాగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రపంచానికి మార్గదర్శకం మహిళా శక్తి

జహీరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త: ప్రపంచానికి మహిళాశక్తి మార్గదర్శకం గా ఉంటుందని శ్రామిక విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు డాక్టర్ విజయలక్ష్మి, వికాస్ సంస్థ శిక్షకులుకొత్తకాపు శిరీషరెడ్డిలు అన్నారు. పట్టణంలోని మాణిక్ ప్రభు పాఠశాలలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి,శిరీషరెడ్డి మాట్లాడుతూ మహిళల హక్కులు, సాధికారత, సమానత్వం కోం శతాబ్దాలుగా సాగుతున్న పోరాటంలో ఆసువులు బాసిన, పోరాడుతున్న మహిళామణుల సూర్తిని ఈ ప్రత్యేకమైన రోజున స్మరించుకుంటున్నామన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే, దుర్గాబాయి దేశ్‌ముఖ్ లాంటి మహిళలను ప్రతి మహిళ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణిం చాలని సూచించారు. మహిళా ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం వెంకటయ్య, ఉపాధ్యాయులు అరుణ, నాగలక్ష్మి, కల్పన, రాజేశ్వరి, అనిత, మాణిక్యమ్మ, శివశంకర్, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

మోతాదుకు మించి యూరియా వాడకంతో వరి పంటకు నష్టాలు : ఎవో

బెజ్జంకి, మార్చి 7, ప్రభాతవార్త : రైతులు మోతాదుకు మించి వరి పంటలో యూరియా వినియోగించడం వలన పంట కాలం పెరుగడమే కాకుండా అగ్గి తెగులు అశించి గింజ తాలుపోయి దిగుబడి తగ్గే అవకాశముందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.సంతోష్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా నిల్వలను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా గుండారం గ్రామంలో వరి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఈవో సాయిశంకర్, రైతులు ఉన్నారు.

భిక్షాటన చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికుల నిరసన

వెల్దుర్తి, మార్చి 7 ప్రభాతవార్త: మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, తాము బతుకుతెరువు కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాసాయిపేట గ్రామపంచాయతీ ముందు పంచాయతీ కార్మికులు శుక్రవవారం నిరసన తెలిఎపారు. గ్రామంలో భిక్షాటన చేస్తూ తమన నిరసనను తెలియజేశారు.

నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయితీ కార్మికులు

డబ్బులు కట్టి మూడేళ్లు గడిచినా.... విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం లేదంటూ..రైతు ఆవేదన

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 7, ప్రభాతవార్త : తనకున్న భూమిలో పంటసాగుచేసి కుటుంబాన్ని పోషించుకుందామనుకున్న ఓ అన్నదాత ఆగచాట్లు పడుతున్నాడు...పంట పొలానికి నీరు కోసం ట్రాన్స్ ఫార్మర్ నుండి విద్యుత్ కనెక్షన్ కోసం డబ్బులు కట్టి మూడేళ్లు గడిచినా... కరెంటోళ్లు కనికరించక కన్నీళ్లు పెడుతున్నాడు....వివరాల్లోకి వెళ్తే... మల్లన్న సాగర్ భూమి కోల్పోయిన పోకల బాలరాజు అనే రైతు ఇటీవల రామాయం పేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో సాగుభూమి కొనుగోలు చేశారు. అందులో విద్యుత్ కనెక్షన్ కోసం లక్ష రూపాయలు విద్యుత్ అధికారులకు డీడీలు చెల్లించినప్పటికీ విద్యుత్ అధికారులు ఇప్పుడు...అప్పుడు అంటూ కాలం వెల్లదీస్తూ, ఇప్పటివరకు కనెక్షన్ ఇవ్వడంలేదని విలేకరులతో తన గోడును వెల్లబోసుకున్నాడు. అసలే మల్లన్నసాగర్‌లో భూమిని కోల్పోయి...ఇక్కడికి బతుకుదామనుకొని వచ్చిన తాను భూమిని సాగుచేసుకుని కుటుంబాన్ని పోషించుకుందామంటే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని బోరుమన్నాడు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి, ట్రాన్స్ ఫార్మర్‌కు కనెక్షన్ ఇవ్వాలని అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపారు.

పక్క పొలాల రైతులు అభ్యంతరంతోనే కనెక్షన్ ఆలస్యం

రామాయంపేట ట్రాన్స్‌కో ఏఈ తిరుపతిరెడ్డి

ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన రైతు పోకల బాలరాజు విద్యుత్ కనెక్షన్ విషయంలో రామాయంపేట ట్రాన్స్‌కో ఏఈ తిరుపతిరెడ్డిని వివరణ కోరగా...బాలరాజు అనే రైతుకు సంబంధించి కనెక్షన్ చాలా రోజుల కిందటే మంజూరు అయ్యిందని, ఒక కరెంట్ స్థంభం కూడా పాతారని ఆ తర్వాత స్థంబాలు పాతడానికి అతని పక్కన పొలాలుగల ఇద్దరు రైతులు, తమ పొలాల నుండి స్థంబాలుపాతడానికి వీల్లేదంటూ అభ్యంతరం తెలుపారన్నారు. అప్పటికీ తమ సిబ్బంది ఆ రైతులకు సముదాయించినా వినకుండా, పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లారని, అంతటితో ఆ విషయం అక్కడే ఆగిపోయిందన్నారు. త్వరలో గ్రామ పెద్దల సమక్షంలో అభ్యంతరం చెపుతున్న రైతులతో మాట్లాడి బాలరాజు అనే రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

అక్రమ మట్టి దందాకు నిండు ప్రాణం బలి

శ్మశానవాటిక కమాన్‌కు ఢీకొన్న టిప్పర్.. వ్యక్తి మృతి

ధ్వంసమైన టిప్పర్

హవేళిఘనపూర్, మార్చి 7,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అక్రమ మట్టి దందా టిప్పర్ ద్వారా తరలిస్తుండగా స్మశాన వాటిక కమాన్ కు ఢీ కొట్టి టిప్పర్ లోని వ్యక్తి మృతి చెందిన సంఘటన హవిలిఘన్పూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది శుక్రవారం రాత్రి సమయంలో అక్రమ మట్టి తరలిస్తున్న టిప్పర్ అతివేగంతో వచ్చి స్మశాన వాటిక కమను ఢీ కొట్టి స్థానికులు ఆస్పత్రికితరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు డ్రైవర్ సోయల్ 20 సంవత్సరాలు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు సంఘటన జరిగిన స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు

ప్రభుత్వ ఆస్తుల జోలికి వస్తే కఠిన చర్యలు : తహసిల్దార్

ప్రభుత్వ ఆస్తుల జోలికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసిల్దార్ సింధు రేణుక అన్నారు. అక్రమ మట్టి దందతో స్మశాన వాటిక కమాన్ ఢీకొట్టి ధ్వంసమైన సంఘటన స్థలాన్ని స్థానిక తహసిల్దార్ సింధు రేణుక పరిశీలించారు వేగంగా టిప్పర్ తో ఢీకొన్న స్మశాన వాటిక కమాన్ ప్రభుత్వ ఆస్తిని ధ్వంసమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని యజమాని పై కేసు నమోదు చేయాలని ఆమె పోలీసులకు సూచించారు

వాలేడిక్టరీ వేడుకల్లో పాల్గొన్న ప్రతినిధులు తదితరులు

ఘనంగా వాలిడిక్టరీ వేడుకలు

నర్సాపూర్, మార్చి 7, ప్రభాతవార్త : పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం వేల్ఫ్ మేనేజ్మెంట్ ట్రైన్ ఇస్ 36వ బ్యాచ్‌కు వాలేడిక్టరీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాలేడిక్టరీ వేడుకలు కెమికల్ ఇంజనీర్ విభాగ అధ్యాపకులు ట్రై నీలకు 45 రోజులు శిక్షణ ఇవ్వడం జరిగింది.ట్రైనీలకు పరిశ్రమల్లో పనిచేయడానికి అవసరమైన ముఖ్యమైన ప్రాథమిక అంశాలను బోధించారు.ఈ వేడుకల్లో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ నుండి ప్రముఖ అతిథులు సైట్ హెడ్ హిమాంషు,లీడ్ సిసిబి హెచ్ఆర్ సతీష్ కుమార్,సైట్ హెచ్ఆర్ హెడ్ నీలిమా కులకర్ణి ,జిఎం వో హెచ్ ఆర్ కె.వి. మోహన్ రావు,జిఎం వో హెచ్ ఆర్ షాలిని మన్‌హాస్, జిఎం వో హెచ్ ఆర్ అచ్చుత రామ రాజులు హాజను కాగా బివిఆర్ఐటి నుండి డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, సిఎస్ఈ హెచ్‌వోడి డాక్టర్ మధుబాబు, పిహెచ్ఈ హెచ్‌వోడి డాక్టర్ పి.విష్ణు, కెమికల్ ఇంజనీరింగ్ హెచ్‌వోడి డాక్టర్ భాను రాధిక మరియు ఇతర కెమికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ఈ హెచ్ఓడి డాక్టర్ మధుబాబు మాట్లాడుతూ వృత్తి పరమైన తొలి 5 సంవత్సరాలు కష్టపడి పనిచేస్తే భవిష్యత్తులో విజయ వంతంగా ముందుకు సాగుతారన్నారు. కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ భాను రాధిక మాట్లాడుతూ విద్యార్థులు మనసును భావోద్వేగాన్ని నియంత్రించు కోవడం ముఖ్యమని వివరించారు. ఇది జీవితంలో విజయ వంతానికి దోహదపడుతుందని ఆమె సూచించారు. డాక్టర్ రెడ్డీస్ లేబరేట రీస్ ప్రతినిధులు విద్యార్థులను ప్రేరేపిస్తూ కష్టపడి పని చేస్తే నిశ్చయంగా జీవితంలో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ట్రైనీలు డాక్టర్ రెడ్డి లేబరేట రీస్ ఉద్యోగులను, అధ్యాపకులను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. స్ఫూర్తిదాయకమైన సందేశాలు, ఉత్సాహ భరితమైన ప్రదర్శనలతో ఈ వాలే డిక్టరీ వేడుకలు విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, మేనేజర్ బాపిరాజు, ఏవోలు సురేష్ మల్లికార్జున్ పాల్గొన్నారు

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

వెల్దుర్తి, మార్చి 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంగడిపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. డీఈవోగా శ్రీరామ్, ఎంఈవోగా అశ్విత, హెచ్ఎంగా వర్షితలు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

-హెచ్ఎంను సన్మానించిన ఉపాధ్యాయులు

అల్లాదుర్గం, మార్చి 7, ప్రభాతవార్త: మహిళలు అన్నిరంగాల్లో రాణించా ల్సిన అవసరం ఉందని ముప్పారం యుపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, అంగన్‌వాడి టీచర్ రమాదేవి అన్నారు. మండలంలోని ముప్పారం లోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మిని తోటి ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి, రమాదేవిలు మాట్లా డుతూ ఉన్నత స్థాయిలో మహిళలు రాణించడం అభినందనీయమని, ప్రతి బాలిక విద్యను అందుకునేలా ప్రతి కుటుంబ సభ్యులు చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జయమ్మ, అటెండర్ ఆగమ్మ, ఆయమ్మ మొగులాంబి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

త్రిశక్తి ఆలయాన్ని సందర్శించిన ఎంపి, ఎమ్మెల్సీలు

గజ్వేల్, మార్చి 7 (ప్రభాతవార్త): వారం రోజుల నుండి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున డప్పుచప్పుళ్ల మధ్య ప్రధాన వీదులగుండా అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం త్రిశక్తి ఆలయాన్ని మెదక్ ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిలు సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కదుళ్ల ఎల్లేశం, కోశాధికారి శ్రీరాం కృష్ణ, ఉపాధ్యక్షుడు కదుళ్ల దేవేందర్, సంయుక్త కార్యదర్శి ఎల్ల శ్రీనివాస్, ఎల్ల మల్లేశం, ఎల్ల వెంకటేశం, పూదరి రాజలింగం, నర్సింలు, శ్రీరాం ముత్యాలు, బోయిని కుమార్, కాటు కళ్యాణ్, పెద్దరాజు, చిన్నరాజు, కదుళ్ల రామరాజులు ఎంపి, ఎమ్మెల్సీలకు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అంతకు ముందు ముదిరాజ్ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొనమైన కన్నాయాదవ్‌తో పాటు కుర్రె మహేందర్‌రెడ్డి దంపతులను సన్మానించారు. గత వారం రోజుల నుండి జరుగుతున్న అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం, రాత్రి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్‌లో త్రిశక్తి ఆలయాన్ని నిర్మించడం సాహసోపేత నిర్ణయం అన్నారు. ఇంత మంచి ఆలయాలను నిర్మించిన ముదిరాజ్ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఎంపి రఘునందన్‌రావుతో పాటు బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, ఎల్లు రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, జశ్వంత్‌రెడ్డి, మనోహర్‌యాదవ్, అశోక్‌గౌడ్, వెంకటరమణ, రాంరెడ్డి, రాములు, ఎల్కంటి సురేష్, సంపత్‌రెడ్డి, ఉప్పల మధుసూదన్, చెప్యాల వెంకట్‌రెడ్డి, నాయిని సందీప్‌కుమార్, మద్గూరి నర్సింహా, మైస విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి రఘునందన్‌రావును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, SANGAREDDY DISTRICT AT SANGAREDDY.
G.W.O.P. 03 of 2025
BETWEEN
Chintakunta Lalitha Archana and another ... Petitioners
AND
All others concerned. ... Respondents
To All others concerned..
Whereas, the Petitioner No.1, Chintakunta Lalitha Archana, has filed the aforesaid G.W.O.P. seeking the permission of this court to alienate minor's (her daughter) share in the inheritance. Any persons having any claim/s or objection/s with regards to the relief sought, in any manner whatsoever, are hereby notified to appear in the aforesaid court on **11.03.2025 at 10:30 a.m.** either in person or through a pleader with all the relevant documents in your possession on which you intend to rely in support of your claim. If you default on the specified date, the matter will be heard and adjudicated in your absence. Hence this NOTICE.
SCHEDULE PROPERTY:
1. All that is part and parcel of the residential house property situated in Plot No.95/Part B (North Side Part), to an extent of area admeasuring 207.35 Sq. Yds in Survey Numbers 898/ఉ, 898/ఇ1, 898/ఇ2, 898/ఇ3, 898/ఇ5, 898/ఇ6, 898/ఇ7, 898/ఇ1, 898/ఇ2, 910/ఉ, 910/ఉ, 910/ఎ, 910/ఎ, 910/ఊ, 910/ఏ, 911/ఉ, 911/ఉ, 911/ఏ, 911/ఏ, 912, 913, 940/ఉ, 940/ఉ, 941, 941/ఇ1, 941/ఇ2, 941/ఇ3, 941/ఇ4, 941/ఇ1, 941/ఇ1/1, 941/ఇ2, 941/ఇ

మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి :ఎంఈవో

అక్కన్నపేట, మార్చి 7, ప్రభాతవార్త : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి రంగనాయక్ అన్నారు. శుక్రవారం మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలకు న్యాయ సేవలు 100 శాతం ఉచితంగా లభిస్తాయని ఇందుకోసం 15100కు ఫోన్‌చేసి సలహాలు తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవితంలో విద్యార్థి దశ ముఖ్యమైనది : సిఐ

మాట్లాడుతున్న సిఐ కోండ్ర శ్రీనివాస్

హుస్నాబాద్ రూరల్, మార్చి 7, ప్రభాతవార్త : జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని సీఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అమ్మాయిలు ఆకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోసపోవద్దన్నారు. లోన్ యాప్స్ ద్వారా లోన్లు తీసుకోవద్దని, బెట్టింగులు, మద్యపానం, దూమపానం, గంజాయిలాంటి వ్యసనాలు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మహిళలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 100, 8712667434 నంబర్లకు సంప్రదించి పోలీసుల సహకారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీణచందన, షీటీమ్ బృంధం సదయ్య, ప్రశాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జి ఫొటో మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణపై సోషల్ మీడియాలో ఫొటో మార్ఫింగ్ చేసినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు నియోజకవర్గంలోని వన్ టౌన్, టూటౌన్, త్రీటౌన్, చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. పూజల హరికృష్ణ ఫొటో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. హరికృష్ణను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫొటో మార్ఫింగ్ చేసినవారికి గుణపాఠం తప్పదన్నారు. ఆయా కార్యక్రమాలల్లో నాయకులు యాదగిరి, పాండు, కలీం, లక్ష్మీ, వనజ, రాజిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాజు, రాకేష్ పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

15 రోజుల ఆదాయం రూ.69,11,633 నగదు

హుండీలు లెక్కిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, మార్చి 7, ప్రభాతవార్త : శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి 15 రోజుల హుండీల ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. 15 రోజుల హుండీల ఆదాయం రూ.69,11,633 నగదు, 46 గ్రాముల మిశ్రమ బంగారం, 5 కిలలో మిశ్రమ వెండి 14 విదేశీ కరెన్సీ నోట్లు, 15 క్వింటాళ్ల మిశ్రమ బియ్యం వచ్చినట్లు ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు. హుండీ లెక్కింపులో శివరామకృష్ణ భజన మండలి సేవ సభ్యులు, మెదక్ డివిజన్ ఇన్స్పెక్టర్ రంగారావు, ఎఈవో బుద్ది శ్రీనివాస్, ధర్మకర్తలు కాయిత మోహన్‌రెడ్డి, వలాద్రి అంజిరెడ్డి, చిగిరి కొమురయ్య, లింగంపల్లి శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, అర్చకులు, టిజిబి బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాలపల్లిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం : సిఐ

ధూళిమిట్ట, మార్చి 7, ప్రభాతవార్త : మండలంలోని జాలపల్లి గ్రామంలో కొంత మంది వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఎన్నిసార్లు హెచ్చరించిన వారి తీరు మార్చుకోవడంలేదని అందుకు గ్రామంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. గురువారం రాత్రి చేర్యాల సిఐ శ్రీను, మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు నాటక రూపంలో కనువిప్పు కార్యక్రమం ద్వారా జాలపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మూఢ నమ్మకాలను నమ్మొద్దని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎక్కడైన చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాం సుందర్, ప్రసాద్, కనకయ్య, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ శ్రీను

ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లను బలోపేతం చేయాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

హుస్నాబాద్ రూరల్/అక్కన్నపేట, మార్చి 7, ప్రభాతవార్త : అక్కన్నపేటలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లను బలోపేతం చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సీఈవో, డైరెక్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌బివోల వ్యాపార లావాదేవీలు బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశారు.

మార్కెట్ సౌకర్యా లను అందించుటకు క్రిస్టి కల్ప ఫౌండేషన్ వారి పని తీరును గురించి అడిగి తెలుపుకున్నారు. నిర్ణీత గడువు లోపల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు ఏ పంటలు సాగు చేస్తున్నారని తెలుసు కోవడంతోపాటు మార్కెట్ విలువ అక్కడ వాతావర ణం పండించాల్సిన పంటలు వాటి ఎగుమతుల కోసం అవగాహన కల్పించారు. ప్రసిద్ధ ఎఫ్‌బివోలు అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.

ఆర్డీవోతో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా చదువుకోవాలి...

పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా చదువుకోవడంతో పాటు వచ్చే పరీక్షలలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించుకోవాలని కలెక్టర్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంతకపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్మాణ్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. పనులు దాదాపు పూర్తి కావచ్చాయని 21 కంప్యూటర్లు పాఠశాలలో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అనంతరం పదవతరగతి విద్యార్థులతో మాట్లాడారు. జీవితంలో పదవ తరగతి ఒక పునాది రాయి అని, మంచి మార్కులు సాధిస్తే మంచి జీవితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో జయరాం, మండల వ్యవసాయశాఖ అధికారి తస్లీమాసుల్తానా బేగం ఉన్నారు.

హుస్నాబాద్ సమీకృత భవన సముదాయంలో....

హుస్నాబాద్‌లోని సమీకృత భవన సముదాయంలో కలెక్టర్ మనుచౌదరి హుస్నాబాద్, కోహెడ మండలాలతోపాటు రంగనాయక్‌సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్‌ల కాలువల భూసేకరణ పనులు, జాతీయ రహదారి పనులు ఆగిన చోట భూసేకరణతో పాటు హుస్నాబాద్‌లో నిర్మించబోతున్న పలు ప్రభుత్వ భవనాలు, భూసేకరణ గురించి ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ రవిందర్‌రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు.

భోజనాల నాణ్యతను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

విద్యార్థులకు మంచి భోజనం అందించాలి

సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్

హుస్నాబాద్ రూరల్, మార్చి 7, ప్రభాతవార్త : వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వారికి ఏ రకమైన భోజనం అందిస్తున్నారని మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేనా అని ఆరా తీశారు. వంట గదిని సందర్శించి వంట సామాగ్రి, భోజనాల నాణ్యతలను పరిశీలించడంతో పాటు విద్యార్థుల విశ్రాంతి గృహాన్ని పరిశీలించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులు పరీక్షలు ఎలా రాసారని తర్వాత వారు ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఎలా ఉందని వారితో వ్యవహరిస్తున్న తీరు పాఠాలు చెబుతున్న తీరు ఎలా ఉందని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహసీల్దార్ రవిందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ ఉన్నారు.

యోగాతోనే మానసిక ప్రశాంతత : హెచ్ఎం

కొండపాక, మార్చి 7, ప్రభాతవార్త : యోగా ద్వారా మానసిక ప్రశాంతత పెరిగి వత్తిడి తగ్గుతుందని హెచ్ఎం విఠల్ నాయక్ అన్నారు. శుక్రరవారం కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాభ్యాసంచేసి ప్రశాంతంగా ఉండాలని సూచించారు. యోగాను ప్రతిరోజు చేయడంవల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. పాఠశాలలో యోగ తరగతులను ప్రారంభించినందుకు వారికి అయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కొండపాక, మార్చి 7, ప్రభాతవార్త : స్వయం పరిపాలన వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చునని కుకునూరుపల్లి ఎంఈఒ బచ్చలి సత్తయ్య అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, లకుడారం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. అధికారులుగా వ్యవహరించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. హెచ్ఎంగా హారిక, ఎంఈఒగా అవంతి, డిఈఒగా లోకేష్, మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. హెచ్ఎం ఇందిర, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, స్వరూప రాణి, కె.రామచంద్రం, శంకరయ్య, నాగరాణి, ప్రియ పాల్గొన్నారు. అదే విధంగా కొండాపాక మండల పరిధిలోని దమ్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డిఈఒగా వెలికట్టె నక్షత్ర, ఎంఈఒగా తోకల దిలిప్, హెచ్ఎంగా సాహిత్య, ఉపాధ్యాయులుగా ప్రవర్థిని, లాస్య, శ్రీవాణి, పల్లవి, అభినవ్, ఉదయ్, భాను, పిఈటిగా వంశీ, సహాయకుడుగా రిషిత్ వ్యవహరించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి, హెచ్ఎం నర్రా రాంచంద్రారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించిన దృశ్యం

ప్రతి విద్యార్థి ప్రయోజకులు కావాలి : ఎంఇవో

చిన్నకోడూరు, మార్చి 7, ప్రభాతవార్త : విద్యార్థులు చిన్నప్పటి నుండే చక్కగా చదువుకొని తమ భవిష్యత్తు నిర్మించుకొని ప్రతి ఒక్కరూ ప్రయోజకులు కావాలని చిన్నకోడూరు మండల విద్యాధికారి సత్తు యాదరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను అభినందించి మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల హెచ్ఎం లక్ష్మయ్య తదితరులు మాట్లాడారు. డిఈవోగా సిహెచ్ నవనీత్, ఎంఈవోగా డి.శ్రావణ్, కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పవన తనయ, హెచ్ఎంగా ఎం.ప్రసన్న వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, తిరుపతిరెడ్డి, కవిత, లత, రజిత, నవ్య, లావణ్య, రేణుక, రాములు పాల్గొన్నారు.

ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయంపాలన

స్వయంపాలన జరుపుకున్న విద్యార్థులు

మర్కుక్, మార్చి 7 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యా బోధనం చేశారు. డీఈఓగా హర్షవర్ధన్, ఎంఈఓగా శ్రీ, ప్రధానోపాధ్యాయులుగా సలోమితోపాటు ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు విధులు నిర్వహించారు. ఇందులో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, ఉపాధ్యాయులు విజయ, రామకృష్ణారెడ్డి, ఓంకార్ రాధాకృష్ణ, కనకారావు, సువర్ణ, అన్నపూర్ణ, కవిత, సంధ్య, మనీషా తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

మర్కుక్, మార్చి 7 (ప్రభాతవార్త): మండల పరిధిలోని యూసుఫ్‌ఖాన్ పల్లి-గంగాపూర్ గ్రామానికి చెందిన అబ్బసాని మల్లవ్వకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.24వేల చెక్కును శుక్రవారం తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ జగదీష్, నాయకులు బాలరాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బెజ్జంకి, మార్చి 7, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన పత్రి రవి తల్లి ఇటీవల మరణించగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే గుగ్గిళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విశ్వేజు నాగభూషణం ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని మంచిగా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరపతి, దీటి రాజు, శేఖర్‌బాబు, కొంకటి సురేష్, చెప్పాల లింగయ్య, నాగుల నారాయణ, గుగ్గిళ్ల శంకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కనీస వేతనం నెలకు రూ.26 వేలు నిర్ణయించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అజ్జమర్రి మల్లేశం

సంగారెడ్డి బ్యూరో, మార్చి 7 ప్రభాతవార్త: 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఏవోకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమర్రి మల్లేశం మాట్లాడుతూ 73 వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలని, డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ జీవోలను జనవరిలో విడుదల చేసినప్పటికి ఇప్పటివరకు ఇంకా సవరించలేదని విమర్శించారు. ఈ వేతనాల నిర్ణయం అశాస్త్రీయంగా ఉందని ఎద్దేవా చేశారు. పాత వి.డి.యేను ప్రస్తుతం పొందుతున్న వేతనంలో కలిపారే తప్ప, డ్రాఫ్ట్ జీవోలలో నయాపైసా కలపలేదని దుయ్యబుట్టారు. రాష్ట్రంలో 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య సుమారు కోటి 20 లక్షల మందిలో వారి వేతనాలు ఉమ్మడి రాష్ట్రంలో 2006 నుంచి 2012 మధ్య సవరణలు చేశారే తప్ప, 5 సంవత్సరాల కోకసారి సవరించాల్సిన జీవోలను 18 సంవత్సరాలు గడిచినప్పటికీ, సవరించలేదని వాపోయారు. 1957 సంవత్సరం 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (ఐఎల్‌సి) డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనాల నిర్ణయానికి ప్రతిపాదికగా ఉండాలని ప్రభుత్వ యజమాన్యాలు, కార్మిక సంఘాలు ఆమోదించయన్నారు. రోజుకు కనీసం 2700 కిలో కాలరీల శక్తినిచ్చే ఆహారం కార్మికులు తీసుకోవాలని, ఇచ్చే కనీసవేతనంలో కుటుంబంలోని భార్యా, భర్త, ఇద్దరు పిల్లలు వినియోగానికి అయ్యే ఆహారం, ప్రతి యూనిట్‌కు 18 గజాల చొప్పున 72 గజాలు, దుస్తులు, 10 శాతం ఇంటి అద్దె, కనీస వేతనాలపై 20 శాతం, ఇంధన, విద్యుత్ ఖర్చులు కలిసి ఉండాలని 1992లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పై ఖర్చులతో పాటు, కరువు భత్యం కూడా ఇవ్వాల్సి ఉండగా, 25 శాతం వృద్ధాప్య, విద్య, వైద్యం, ఇతర ఖర్చులు కలిపి కనీస వేతనం నిర్ణహించాలని కూడా సుప్రీంకోర్టు తీర్పు చెప్పినప్పటికీ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం యాజమాన్యాలకి అనుకూలంగా కనీస వేతనాలు ఏకపక్షంగా విడుదల చేసిందని, దీన్ని అన్ని కార్మిక సంఘాలు ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేశాయన్నారు. అభ్యంతరాలు ఇచ్చి కూడా సంవత్సరం గడిసినా జీవోలను సవరించి, కొత్త జీవోలు విడుదల చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలు ప్రతిపాదించిన సవరణలపై నిర్ణయం తీసుకుని, 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ లో డ్రాఫ్ట్ కనీస వేతనాలు జీవోలను సవరించాలని, కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలని, ప్రధాన కార్మిక సంఘాలన్నింటికి ప్రాతినిధ్యం కల్పించాలని కనీస వేతనాల సలహా మండలికి కోరమని గుర్తు చేశారు. కావున ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో డ్రాఫ్ట్ కనీస వేతన జీవోలను సవరించాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు నిర్ణయించాలన్నారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, కోశాధికారి నర్సమ్మ, నాయకులు సంతోష్, నాగేందర్ రెడ్డి, అనిల్, అజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమర్రి మల్లేశం, ఇతర నాయకులు

మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

కోహెడ, మార్చి 5, ప్రభాతవార్త : చిన్ననాటి మిత్రుడు ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మృతి చెందిన విషయం తెలిసి అతడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకున్నారు. ఈ మేరకు సేకరించిన మొత్తాన్ని బ్యాంకులో డిపాజిట్ చేసి మిత్రుడి భార్యకు బాండ్ పేపర్‌ను అందజేశారు. పూర్తి వివరాలలోకి వెళ్తే... కోహెడలోని గురుకుల పాఠశాలలో 2000-2001వ సంవత్సరంలో పదవతరగతి పూర్తిచేసిన చిగురుమామిడి మండలం రేగొండ గ్రామానికి చెందిన చెంచల సంపత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న స్నేహితులు సేకరించిన రూ.1 లక్ష అతడి ఇద్దరు ఆడబిడ్డల పేర్లపై పోస్టు ఆఫీస్ బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బాండ్ పేపర్‌ను కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ఎడ్ల రమేష్, కనకం రమేష్, ఆరే కిషోర్, వేల్పుల మహేష్‌బాబు, బందెల అజయ్, వేముల శ్రీనివాస్, సంపత్, అనిల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పద్మశాలీల మహాసభను జయప్రదం చేయాలి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

హైదారాబాద్‌లో ఈనెల 9న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన 17వ పద్మశాలీల మహాసభను జయప్రదం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాసభకు 8 రాష్ట్రాలలోని పద్మశాలి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరువుతున్నట్లు తెలిపారు. పద్మశాలీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదలకు ఇటీవల నిర్వహించిన బిసి కులగణనలో పద్మశాలీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వంలోని పెద్దలు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని సుమారు 50 లక్షల మంది జనాభా ఉన్న పద్మశాలీలను కేవలం 8 శాతంగా చూపించడం సరికాదన్నారు. రాబోయే ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు టిక్కెట్లు కేటాయించి రాజకీయ ఎదుగుదలకు తోడ్పటు అందించాలన్నారు. పద్మశాలీలను పట్టించుకొని పార్టీలకు గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో పద్మశాలీ సంఘం ప్రతినిధులు బూర మల్లేశం, జోగు బిక్షపతి, ముదిగొండ శ్రీనివాస్, గాజుల భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నాగపురిలో సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త : మండలంలోని నాగపురి, ముస్త్యాల గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు బీఆర్ఎస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఎంజిఎస్ఆర్ఈజిఎస్ నిధులు, కాన్‌సెన్సీ రూరల్ రోడ్స్ కింద పది లక్షల నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిపి వుల్లంపల్లి కర్ణాకర్ మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్న జననాయకుడికి ధన్యవాదాలు తెలిపారు. అడిగిన వెంటనే కాదనకుండా జనగామ నియోజకవర్గ ప్రజలను ఆదుకుంటున్నాడని తెలిపారు. కార్యక్రమంలో నాగపురి గ్రామ మాజీ సర్పంచ్ కర్ణాకర్, ముస్త్యాల మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లి గ్రామంలో...

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జింకల పర్వతాలు

చేర్యాల, మార్చి 7, ప్రభాతవార్త : మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ సిసి రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో ఎంజిఎస్ఆర్ఈజిఎస్ న

ఎంపిడిఓ సుధాకర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఉపాధి కూలీలు

తుమ్మన్‌పల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌ను మార్చండి

ఝరాసంగం, మార్చి 7, ప్రభాతవార్త: విధులకు హాజరు కాని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తుమ్మన్‌పల్లి ఫీల్డ్ అసిస్టెంటను తొలగించి కొత్త ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని వినతి చేస్తూ తుమ్మన్ పల్లి గ్రామస్థులు, ఉపాధి హామీ కూలీలలు ఎంపిడిఓ సుధాకర్‌కు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఎంపిడిఓకు అందచేసిన వినతి పత్రం ప్రకారం... ఫీల్డ్ అసిస్టెంట్‌గా అనిల్ గత ఆరు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, అయితే గత ఆరేళ్లుగా విధులకు సక్రమంగా అనిల్ హాజరయింది లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో కొనసాగుతున్న పనులకు దగ్గకు వెళ్లకుండా కొనసాగుతున్న పనుల ఫోటోలు తీయకుండా కూలీలకు ఇబ్బందులు కల్గిస్తున్నారని వాపోయారు. గ్రామానికి చెందిన సీనియర్ మేట్‌గా విధులు నిర్వహిస్తున్న ఈ రాజును ఫీల్డ్ అసిస్టెంట్‌గా పదవీ బాధ్యలు అప్పగించాలని గ్రామస్థులు వినతి చేశారు.

నేటి నుంచి శ్రీలక్ష్మీ అనంతపద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు

రామచంద్రాపురం, మార్చి 7 ప్రభాతవార్త : పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం మండల పరిధిలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మాజీ కౌన్సిలర్ ఒగ్గు సుచరిత కొమరయ్య, పట్లోళ్ల రవీందర్‌రెడ్డి తెలిపారు.

పటాన్‌చెరు నుంచి ఆలయానికి ఉచిత బస్సు సౌకర్యం...

బ్రహ్మోత్సవాలనను పురస్కరించుకుని ఆలయంలో అన్నిఏర్పాట్లు పూర్తి చేసినట్లు మాజీ కౌన్సిలర్లు సుచరితకొమరయ్య, రవీందర్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణోత్సవం రోజున ఆలయానికి వచ్చేందుకు పటాన్‌చెరు బస్టాండ్ నుంచి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాట్లు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికారులు హాజరవుతారన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిప్యూటీ తహసీల్దార్

హద్నూర్‌లో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి

న్యాల్‌కల్, మార్చి 7, ప్రభాతవార్త: మండల కేంద్రంతోపాటు హద్నూర్ గ్రామాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ఆరా తీశారు. పరీక్షలు ప్రశాంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని బాధ్యులను రాజిరెడ్డి ఆదేశించారు.

జై వివేకానంద పాఠశాలలో స్వయం పాలన

జైవివేకానంద పాఠశాలలో స్వపరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

సిర్గాపూర్, మార్చి 7, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జైవివేకానంద పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డిఈఓగా అబ్దుల్ రిహాన్, ఎంఈఓగా శేరి విశాల, ప్రిన్సిపాల్‌గా ముత్యపు శాన్వి, ఉపాధ్యాయులుగా విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బద్దారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో...

స్వయం పరిపాలన దినోత్సవం దృశ్యం

పెద్దశంకరంపేట, మార్చి 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని బద్దారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలిగా వడ్ల అక్షిత, ఉపాధ్యాయులుగా ప్రణవి, దీపిక, చందు, దినేష్, హర్షవర్ధన్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విఠల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు ప్రసూన, గోపి, మాధవి లతలు పర్యవేక్షించారు.

31వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

ముదిరాజ్ సంఘం (మత్స్యకార సొసైటీ) మండల కమిటీ జేఏసీకి విరాళం

గుమ్మడిదల, మార్చి 7 ప్రభాతవార్త:

గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్‌లో ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న డంపు యార్డ్‌కు వ్యతిరేకంగా చేస్తున్న నిరాహార దీక్ష 31వ రోజుక చేరింది. డంపు యార్డ్ వద్దు.. పర్యావరణాన్ని కాపాడుదాం.. అడవులను రక్షిద్దాం.. రైతే రాజు.. రైతు లేనిది రాజ్యం లేదంటూ నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాలలో రోజువారీగా వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపడుతూ నిరసన తెలుపుతున్నారు. గుమ్మడిదలలో రిలే నిరాహార దీక్షలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు స్వచ్ఛందంగా దీక్ష చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ డంపుయార్డు ద్వారా స్థానిక చెరువులు, అటవీ ప్రాంతం దెబ్బతిని ప్రకృతి నశనమవుతుందని అన్నారు. డంపుయార్డు రద్దు చేసే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం జేఏసీకి వారి సహాయంగా 20 వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కుమార్ గౌడ్, పుట్ట నర్సింగరావు, సురభి నాగేంద్ర గౌడ్, మూడు చింతల నరేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, అంబిశెట్టి రాజశేఖర్, బాల్ రెడ్డి, చిమ్ముల దేవేందర్ రెడ్డి, ఆకుల ఆంజనేయులు, భాస్కర్, సత్యనారాయణ, కుంటి మల్లేష్, జిన్న నాగయ్య, పెంటయ్య, రైతు సంఘాల సభ్యులు, నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దత్తగిరి మహారాజ్ 46వ వార్షిక అమరతిథికి అంకురార్పణ

-రేపటి నుంచి పాదయాత్ర పల్లకి సేవ
-బెల్లాపూర్‌లో ప్రారంభం-బర్దీపూర్‌లో ముగింపు
-5 గ్రామాల్లో రాత్రిళ్లు పాదయాత్రీకుల బస



విద్యుత్ కాంతులతో అందంగా ముస్తాబైన దత్తగిరి ఆశ్రమం దృశ్యం

ఝరాసంగం/మనూర్, మార్చి 7, ప్రభాతవార్త: ఈ నెల 9వ తేదీ నుంచి 16వ తేదీ వరకు పాదయాత్ర పల్లకి సేవకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఝరాసంగం మండల పరిధిం బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగరి మహారాజ్, మహంత్ మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారు. ఈ నెల 9న నారాయణఖేడ్ నియోజవర్గం, మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమంలో శ్రీపాదుకలకు రుద్రాభిషేకం పూజకార్యక్రమాలు నిర్వహించి రాత్రికి భజనలు, కీర్తనలు జరుగుతాయన్నారు. 10వ తేదీ ఉదయం 5.30 గంటలకు బెల్లాపూర్ ఆశ్రమం నుంచి దిగంబర దిగంబర శ్రీపాధ వల్లభ దిగంబర నామస్మరణచేస్తూ రథయాత్ర బయలుదేరి మనూర్, పిప్రి గ్రామాల మీదుగా నారాయణఖేడ్‌కు చేరుకుని రాత్రికి పాదయాత్రీలకు బస చేస్తారన్నారు. 11న ఉదయం 5.30 గంటలకు నారాయణఖేడ్ నుంచి అంత్వార్, రుద్రారం, పైడిపల్లి, పోచారం గ్రామాల మీదుగా లింగంపల్లి చేరుకుని రాత్రికి బసచేస్తారన్నారు. 12 ఉదయం 5.30 గంటలకు లింగంపల్లి నుంచి ఉసిరకెపల్లి, రాయిపల్లి, సిరూర్ గ్రామాల మీదుగా బహబత్‌పూర్‌కు చేరుకుని రాత్రికి బస చేస్తారన్నారు. 13న ఉదయం 5.30 గంటలకు రాయికోడ్‌చౌరస్తా, శంశోద్దిన్‌పూర్, మిర్జాపూర్(ఎన్), ముంగి చౌరస్తా, రుక్మాపూర్ గ్రామాల మీదుగా హద్నూర్ చేరుకుని రాత్రికి దత్తగిరి ఆశ్రమంలో నిద్రిస్తారన్నారు. 14న న్యామతాబాద్ చౌరస్తా, గంగ్వార్ చౌరస్తా, మిర్జాపూర్(బి), మల్కాపూర్ చౌరస్తా, కొత్తూర్(బి), బీదర్ క్రాస్ రోడ్డు గుండా జహీరాబాద్ పట్టణ శివారులోని శ్రీశైలాసగిరి ఆలయానికి చేరుకుని రాత్రికి బసచేస్తారన్నారు.15న ఉదయం 5.30 గంటలకు అల్లీపూర్, దత్తగిరి కాలనీ, రంజోల్, పస్తాపూర్, మాచ్నూర్ గ్రామాల మీదుగా బర్దీపూర్ దత్తగరి ఆశ్రమానికి పాదయాత్ర చేరుకుంటుందన్నారు. పాదయాత్ర రాత్రికి బసచేసే గ్రామాల్లో గ్రామ భక్తుల సహకారంతో పాదయాత్రీకులకు బోజన వసతి ఏర్పాటు చేస్తారు. బసచేసిన గ్రామాల్లో రాత్రిళ్లు విశ్వమానవ ధర్మ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, భజనలు, కీర్తనలు వినిపిస్తూ ఉంటారు. పాదయాత్ర చేసే భక్తులు ఈ నెల 9వ తారీఖున బెల్లాపూర్ ఆశ్రమానికి చేరుకోవాలని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు పేర్కొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకల దృశ్యం

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి బ్యూరో, మార్చి 7 ప్రభాతవార్త: మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. హన్సిన్ మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా ఇంకా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సఖి సెంటర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ రేణుక మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల హక్కుల పరిరక్షణతోపాటు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో మహిళలు సాధికారతను సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. తిరుమలరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే దేశ అభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు. మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డా. సి. సుధారాణి మాట్లాడుతూ మహిళలు న్యూనతాభావాన్ని విడిచిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ లీగల్ సెల్ కన్వీనర్, మహిళా ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ డా. శ్రీలత పాల్గొన్నారు. అలాగే మహిళా సాధికారత విభాగం సభ్యులు హరిత, డా. అరుంధతి, నిదర్శిని, దీప్తి సంధ్యశ్రీ, నాగరాణి, హబీబున్నీసా, కళాశాల నాన్‌టీచింగ్ మహిళా సిబ్బంది, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

ర్యావ శ్రీధర్‌రెడ్డిని సన్మానించిన బీజేపీ నాయకులు



ర్యావ శ్రీధర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

కొల్చారం, మార్చి 7 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమరయ్య విజయంలో కీలక పాత్ర పోషించిన కొల్చారం మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జి రంగంపేట జెడ్పీహెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయులు ర్యావ శ్రీధర్‌రెడ్డిని శుక్రవారం శాలువాలు, పూలమాలలో బీజేపీ మండల అధ్యక్షులు ఘనపూర్ హరీష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట బూత్ అధ్యక్షులు పోచందర్, సాయి, గంగరాజు, బీజేపీ మండల సీనియర్ నాయకులు చిట్కుల గిరి, తపాస్ సంబంధించిన ఉపాధ్యాయ టీం పాల్గొనడం జరిగింది.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కొల్చారం, మార్చి 7 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్‌లో శుక్రవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కొల్చారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొండ అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొండ అనిత మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గొండ అనిత తదితరులు

స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే

పటాన్ చెరు,మార్చి 7,ప్రభాతవార్త: పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని నల్తూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మంచి ప్రతిభచాటిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు అబ్దుల్లా, హేమలత, రఫీ, దయాకర్, మీనా, తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణాపూర్‌లో ఘనంగా స్వపరిపాలన

స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

ఝరాసంగం, మార్చి 7, ప్రభాతవార్త: మండలపరిధిలోని క్రిష్ణాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా శాంసన్, ఎంఈఓగా జెస్సిక, ఉపాధ్యాయులుగా దీపిక, అర్చన, ఎస్తర్‌రాణి, వెన్నెల, సంధ్య, అరవింద్, సూరజ్‌లు విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ రాథోడ్, మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్, ఉపాధ్యాయులు స్టార్‌లిన్, సురేష్, నాగమణిలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీ సాయి స్కూల్‌లో టీచర్స్ డే

స్వపరిపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

పాపన్నపేట, మార్చి 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని నార్సింగి గ్రామంలోని శ్రీసాయి స్కూల్‌లో శుక్రవారం టీచర్స్ డేను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.డిఈఓగా సంకీర్తన, ఎంఈఓగా నితీష్, కరస్పాండెంట్‌గా శృతి, ప్రిన్సిపాల్‌గా అవంతిక, వైస్ ప్రిన్సిపాల్‌గా మైథిలి, పిటి సంజయ్,హరీష్‌రెడ్డి, ఉపాధ్యాయులుగా నిఖిల్ హరీశ్వర్, పిజ్జా, తైసిన్ సుల్తానా,వన్‌మై, అక్షిత, దనుశ్రీ, మణికంత, అరవింద్, కార్తీక్, గణేష్, అభిలాష్, హరీశ్వర్, నిఖిల్‌లు వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం భాస్కర్, నరేష్, మహేష్‌లు అభినందించి బహుమతులు అందచేశారు.

లింగాపూర్‌లో ఉపాధ్యాయులైన విద్యార్థులు

నారాయణఖేడ్, మార్చి 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందచేశారు.

విద్యార్థినిలతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో మెనూ అమలు తీరు భేష్ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 7 ప్రభాతవార్త: తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో మెనూ అమలు తీరు భేష్ అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో స్టేడియం వద్ద గల తెలంగాణ బాలికల గురుకుల కళాశాలలో పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. తదుపరి మెనూ అమలు తీరును పరిశీలించి బాలికలతో మమేకమై వారితో కలిసి భోజనం చేసి, ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, విద్యా బోధన తదితర అంశాలను ప్రశ్నలతో పరిక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ లక్ష్య సాధనకు శ్రమించాలని, భయంవీడి పట్టుదలతో చదవాలన్నారు. ఎస్ఎస్సీ పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్ అని అన్నారు. పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎంఈఓ నీలకంఠం, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి బండ్లు నడిపితే చర్యలు తప్పవు : ఎస్ఐ

సిర్గాపూర్, మార్చి 7, ప్రభాతవార్త: మద్యం తాగి వాహనాలను నడిపితే చర్యలు తప్పవని ఎస్సై వెంకటిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఎస్ఐ వెంకటిరెడ్డి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలను నడిపితే వాహనాన్ని సీజ్ చేదకుడికి జైలుకు పంపిస్తామన్నారు. ప్రతి నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని, అందుకు వాహనాలు చోదకులు మద్యం సేవించకుండా జాగ్రత్తగా వాహనాలను రోడ్డుపై నడపాలని సూచించారు. ఇంట్లో వారు తమ రాక కోసం ఎదురు చూస్తూ ఉంటారన్న నిజాన్ని గుర్తించుకుని రోడ్డు నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలన్నారు. ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించి పత్రాలు అందుబూటులో ఉంచుకోవాలని సూచించారు.

మల్లన్న దేవాలయం వద్ద బోరు బావి ఏర్పాటు

గుమ్మడిదల, మార్చి 7 ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లన్న దేవాలయం వద్ద భక్తులకు, గ్రామస్థులకు నీటి సౌకర్యం ఇబ్బందిగా ఉందని తమ దృష్టికి తీసుకురాగానే తక్షణమే స్పందించి సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సొంత నిధులు కేటాయించి బోరు బావిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మాజీ సర్పంచిలు నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, వేణు, నాయకులు నక్క వెంకటేష్‌గౌడ్, తుపాకుల రాజు, నరహరి, మొగులయ్య, ఆలేటి శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి, గోపాల్, రమేష్, చంద్రారెడ్డి, కుమ్మరి వెంకటేష్, కాంతారావు, మురళీ భార్గవ్, కాంతారావు, యాదయ్య, సీజీఆర్ ట్రస్టులు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

టేక్మాల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

టేక్మాల్, మార్చి 7 ప్రభాతవార్త: టేక్మాల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. డిఈఓగా సాత్విక్, ఎంఈఓగా ఏగొండ, ప్రధాన ఉపాధ్యాయులుగా సౌమ్య ఉపాధ్యాయులుగా శ్రావణి, వర్షిని, శ్రీ వర్షిని, కనుక, వెన్నెల, దీప, వికాస్, క్రిష్, అర్జున్, విశ్వజిత్, కార్తీక్, చరణ్, శశాంక్, బాల్రాజ్, శ్రీకాంత్, శ్రీగిరి, శ్రీహరి వ్యవహరించారు. విద్యాబోధనలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్ల సుజాత, ఉపాధ్యాయులు మాధవి లత, రమాదేవి, గౌతమి శైల, సింధూర, అశోక్, లావణ్య, అస్రాలు పాల్గొన్నారు.

నేను ఎవరిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, మార్చి 7,ప్రభాతవార్త: ఫ్యాబ్రికేటెడ్ వీడియోలతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్యారా నగర్ డంపు యార్డు విషయంలో స్థానిక జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో తాను కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఒక వీడియో వైరల్ కావడంపై ఆయన స్పందించారు. డంపు యార్డు విషయంలో జేఏసీ నాయకులతో మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గుమ్మడిదల ప్రజలకు సంపూర్ణ మద్దతు అందిస్తున్నారని వారికి సూచించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో తాను కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఒక వీడియోను సృష్టించి కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ప్రచారం చేయడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన వివరణతోపాటు కనీసం అందులో పాల్గొన్న వారి వివరణ తీసుకోకుండా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వార్తలు ప్రసారం చేయడం సరి కాదని తెలిపారు. ఏ అంశంపైనైనా కుండబద్దలు కొట్టినట్లు మొహమాటం లేకుండా తన అభిప్రాయాన్ని చెప్పడం అందరికీ తెలిసిన విషయమేనని, ఇలాంటి ఫ్యాబ్రికేటెడ్ వీడియోలను ప్రసారం చేస్తే ప్రజల్లో జర్నలిజంపై నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని తెలిపారు.

జెఎన్‌టియులో ఘనంగా మహిళా దినోత్సవం

పుల్‌కల్, మార్చి 7, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జెఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.నాగమణి, మంజీర ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ జె ఉష హాజరై ప్రసంగించారు. మహిళల హక్కులను కాపాడేందుకు,ఆర్థిక అసమానత,రాజకీయాల్లో ప్రాతినిధ్యం,లింగ ఆధారతి హింసలాంటి సమస్యలను పరిష్కరించడానికి దినోత్సవం విలువ ఇస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి నరసింహ మాట్లాడుతూ స్త్రీ అంటే శక్తి స్వరూపం అని, స్త్రీ ఉన్న చోట ఆనందం వెల్లివిరుస్తుందని, ఇంటికి, సమాజానికి వెలుగు చూపుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, విభాగాధిపతులు ఆచార్య ప్రసన్న, లక్ష్మి, ఆచార్య విజయకుమార్, ఆచార్య సునీత, ఆచార్య బేబీ శాలిని, సిబ్బంది పాల్గొన్నారు.

జెయన్‌టియులో మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

అధిక సాంద్రతలో పత్తి సాగు ఎంతో లాభదాయకం

జోగిపేట, మార్చి 7, ప్రభాతవార్త: అధికసాంద్రత పద్ధతిలో పత్తిసాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మధ్య తెలంగాణ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఉమారెడ్డి సూచించారు. సంగుపేట ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం కిసాన్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ